ప్రజాస్వామ్య హక్కులను ఖూనీ చేస్తున్న ప్రభుత్వాలను సాగనంపండి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర - రాజాం : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాజాం నియోజకవర్గ సమితి సమావేశం స్థానిక కళావేదిక వద్ద సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎస్ కనకరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ జిల్లా సహాయ కార్యదర్శి బుగత లు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో నిరుపేదలను దోచుకునే ప్రభుత్వంలు ఉన్నాయని 2024 ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ఎన్నికల లబ్ధి కోసమే నరేంద్ర మోడీ రామ మందిరం నిర్మాణానికి దేశ సంపదను పణంగా పెట్టారని నల్లధనాలను వెనక్కి తీసుకుని వస్తానని చెప్పి ప్రైవేట్ కార్పొరేట్ పెత్తందారులకు ఈ దేశాన్ని దేశ సహజ సంపదను అప్పజెప్పాడని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి దేశ యువత నిలువెల్లా మోసం చేశాడని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసే ఇప్పుడు సిద్ధం, సిద్ధం ప్రచార బ్యానర్లతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరు కోట్ల ఆంధ్రులు ఆత్మ గౌరవాన్ని కేంద్ర ప్రభుత్వం దగ్గర పెట్టడానికి సిద్ధమా . రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడానికి సిద్ధమా నువ్వు దేనికి సిద్ధమని ఈ ప్రజలకు తెలుసని పేద ప్రజలు ఏకం చేసి వచ్చే ఎన్నికల్లో ఓడించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం నాగభూషణం నియోజవర్గ సమితి నాయకులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నియోజకవర్గ కార్యదర్శిగా ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, నియోజకవర్గ సహాయ కార్యదర్శిగా ఎస్. కనకరాజు, నూతన కార్యవర్గ సభ్యులుగా గంగారం, కృష్ణ, అప్పారావు, దుర్గారావు, సత్యారావులను ఎన్నుకున్నారు.

శ్రీ చలపతి విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : విజయ నగరం. మండలం జమ్మూ నారాయణపురంలో వున్న శ్రీ చలపతి స్కూల్ లో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. మహేంద్ర హాస్పిటల్, వైద్య శిబిరంలో పవన్ ఐ హాస్పిటల్ వైద్యులు పిల్లలు ఆరోగ్యం తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా మహేంద్రా హాస్పిటల్ డాక్టర్ మహేంద్ర, డాక్టర్ ప్రశాంతి, పవన్ ఐ హాస్పిటల్ డాక్టర్ పవన్ కుమార్ పిల్లల ఆరోగ్య పరిస్థితిని తనిఖీ చేసి వారికి మందులు అందజేశారు. వైద్య పరీక్షల అనంతరం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పిల్లలుకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎల్. కృష్ణమూర్తి, రాజేష్ ప్రిన్సిపాల్ బి.సతీష్ వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి గోపాలకృష్ణ, అకాడమిక్ డీన్ భువన్ కుమార్ ప్రైమరీ వైస్ ప్రిన్సిపాల్ జ్యోతితో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యుదయ విద్యాసంస్థలు ఫౌండేషన్ అదినేత డాక్టర్ చింతా శారదకు ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర - బొబ్బిలి : రైల్వే కోడూరు లోని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ లో ఆదివారం నిర్వహించిన విశ్వ మానవ అధికార్ పరిషత్ (వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్) అవగాహనా సదస్సు మరియు నేషనల్ అవార్డ్ సెమినార్ లో జరిగిన కార్యక్రమంలో సౌత్ ఇండియా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ చింత శారదకు రాష్ట్ర ఉత్తమ సేవ పురస్కారం అవార్డును గౌరవ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం ఆర్ అన్సర్,జాతీయ ఉపఅధ్యక్షులు ఎం.అన్వార్ ,ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ , సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ షాజహాన్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అవార్డు బహుకరించారు. దక్షిణ భారత మహిళా విభాగం అధ్యక్షు రాలిగా విధులు నిర్వహిస్తున్న శారదా కు జాతీయ కోర్ కమిటీలో స్థానం కల్పించారు. ముమ్ముందు మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా అభ్యుదయ విద్యా సంస్థలు ఫౌండేషన్ అదినేత డాక్టర్ చింతా శారద మాట్లాడుతూ మరింత బాధ్యతతో మానవ హక్కులను కాపాడుతూ సేవలు అందిస్తానని వాగ్దానం చేసి జాతీయ స్థాయిలో స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తిమిడి గ్రామంలో టిఫిన్ దుకాణం దగ్ధం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మండలంలోని తిమిడి గ్రామంలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన ఆకుల సంతోష్ అనే వ్యక్తికి టిఫిన్ దుకాణం అగ్నికి ఆహుతయ్యింది. మంగళవారం సాయంత్రం గ్రామస్తులందరు ఈ టిఫిన్ సెంటర్ సమీపంలో ఉండగానే ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అయితే ఈ దుఖాణం వెనుక భాగంలో చెరువు వుండటంతో పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుకుని నీటిని తెచ్చి మంటలు అదుపుచేశారు. గ్రామ యువజన సంఘ నాయకుడు ఒబ్బిన సతీష్ మాట్లాడుతూ యువత అప్ర మత్తంతో పెనుప్రమాదం తప్పిందని ఏమాత్రం మంటలు పెద్దవయిన పక్కల గల పూరిపాకలు అంటుకునేవని తెలిపారు. నిరుపేద అయిన సంతోష్ ను ఆదుకునే ప్రయత్నం చేస్తామని గ్రామ యువత వెల్లడించారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

విజయనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ అదితి విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర - విజయనగరం అర్బన్ : నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజయనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నా మొదటి ఓటు చంద్రబాబు నాయుడుకే అనే కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక యువత నిరుద్యోగులుగా ఉన్నారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతకు ఎన్నో ఉద్యోగాలు కల్పించారన్నారు. విజయ నగరం పట్టణంలో యువత ఉద్యోగాలు లేక డ్రగ్స్ కు అలవాటు పడి వారి భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని వారిపై ఆధారపడిన తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే నిరుద్యోగ యువతకు భవిష్యత్తు ఉంటుందని, ఆయన్ని ముఖ్యమంత్రి చేయటానికి నిరుద్యోగ యువత కంకణం కట్టుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు, కనకాల మురళీమోహన్, కంది మురళి నాయుడు, నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

శంఖారావం సభకు టిడిపి శ్రేణులు భారీగా తరలి రావాలి

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ

విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి యువ గళం దళంతో నారా లోకేష్ బాబు ఉత్తరాంధ్ర జిల్లా లో పర్యటన భాగంగా ఈనెల 16న గజపతి నియోజకవర్గం లో గంట్యాడ మండలంలో శంఖారావం సభ నిర్వహించడం జరుగుతుందని మంగళవారం విలేకరులకు తెలియజేశారు ఈ శంఖారావం బహిరంగ సభ కార్యక్రమానికి వేల సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు యువతీ యువకులు మహిళలు జనసైనికులు తరలిరావాలని సూచించారు ఈ శంఖారావం సభ ఎన్నికల శంఖారావమును కల్పిస్తుందన్నారు వైసిపి పాలనలో అన్ని వర్గాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని పాతాళానికి నెట్టారని దుయ్యబెట్టారు రాష్ట్రంలో యువతీ యువకులు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిస్థితికి ఈ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని పాతాళానికి నెట్టారని అన్నారు ఈ సమావేశంలో మండలంలోని సర్పంచ్ అరుణ మాజీ సర్పంచ్ చిన్ననాయుడు మండల వైస్ ప్రెసిడెంట్ మజ్జి గోవింద మాజీ ఎంపీటీసీ మీసాల అప్పలనాయుడు మాజీ ఎంపీటీసీ కృష్ణ మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ మాజీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనాయుడు పార్టీ నాయకులు లంక సత్యనారాయణ సన్యాసిరావు కిలారి పైడితల్లి అప్పన్న పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లిని మంత్రి బొత్స సత్యనారాయణ గాలికి వదిలేశారు

విశాలాంధ్ర - చీపురుపల్లి : వైసిపి ప్రభుత్వ పాలనలో ఐదేళ్లపాటు చీపురుపల్లి నియోజకవర్గాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ పూర్తిగా గాలికి వదిలేశారని చెప్పడానికి చీపురుపల్లిలోని స్టేడియం పనులు చూస్తే అర్థమవుతుందని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి- గరివిడి పట్టణాల మధ్య రూ.2 కోట్లతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో స్టేడియం నిర్మాణ పనులను పూర్తి చేయకపోవడంతో నిర్మాణాలను నాగార్జున మంగళవారం పరిశీ లించారు. మంత్రి బొత్స సత్యనారాయణ చీపురుపల్లి ఎమ్మెల్యేగా, మంత్రిగా అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో స్టేడియం నిర్మాణ పనులు 50 శాతం పూర్తయ్యాయని మిగిలి పనులు పూర్తి చేయడంలో మంత్రి బొత్స విఫలమయ్యారన్నారు. చాలా కాలంగా చీపురుపల్లి నియోజకవర్గ యువత, క్రీడాకారులు స్టేడియం నిర్మించాలని కోరిన నేపథ్యంలో టిడిపి హయాంలో ఆ పనులను చేపట్టడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి తెలుగుదేశం పార్టీ అధికారం రాగానే స్టేడియం నిర్మాణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం స్టేడియంల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ పనులను వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. మంత్రి అలసత్వం వల్ల జిల్లా, నియోజవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటిపడిందని ఎక్కడ పనులు అక్కడ పడకేశాయని అని విమర్శించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు విసినిగిరి శ్రీను, రౌతు కామునాయుడు,పైల బలరాం, దన్నాన రామచంద్రుడు,సారేపాక సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

బీసీ గురుకులాల జిల్లా కన్వీనర్ రమా మోహిని

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ఉమ్మడి విజయనగరం జిల్లాలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాలల కన్వీనర్ రమా మోహిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో 5 వ తరగతిలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నెల్లిమర్ల, గంట్యాడ, కొత్తవలస, సాలూరు, పార్వతీపురం బాలికల పాఠశాలల్లో 320 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అలాగే విజయనగరం, నెల్లిమర్ల, గజపతినగరం, బొబ్బిలి, కురుపాం బాలుర పాఠశాలల్లో మరో 320 సీట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వీటిలో నెల్లిమర్ల బాలుర పాఠశాలల్లో మత్స్యకార బాలురకు ప్రవేశాలు కల్పిస్తామన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2022-23, 2023-24 సంవత్సరాల్లో ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నిరంతరంగా 3, 4వ తరగతులు చదువుతూ ఉండాలని తెలిపారు. మార్చి 1 నుంచి 31వ తేది వరకు దరఖాస్తులు ఆన్లైన్లో స్వీకరిస్తామని కన్వీనర్ చెప్పారు. విద్యార్థులు వారి సొంత జిల్లాలోనే ప్రవేశ పరీక్ష రాయడానికి కేంద్రాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు %https://mjpapbcwreis.apcfss.in%/ అనే వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని రమా మోహిని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. వివరాలకు సమీప పాఠశాలల్లోని కార్యాలయాలను సంప్రదించాలని ఆమె సూచించారు.

పదోతరగతి విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించాలి డిజిపిఓ సత్యనారాయణ

విశాలాంధ్ర - సీతానగరం : పదోతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బూర్జ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 9, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు తాను వారంవారం ఈపాఠశాలను సందర్శించి విద్యార్థులకు పరీక్షలపై, పలు అంశాలపై అవగాహణ కల్పించడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణకలిగి ఉన్నతస్థానాన్ని దక్కించుకోవాలని కోరారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకదృష్టి పెట్టాలని సిబ్బందిని కోరారు. జిల్లాకు మంచిపేరు రావాలంటే ఫలితాల్లో ముందంజలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కుమార్ వర్మ, హెచ్ఎం మీసాల సన్యాసిరావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై గిరిజనులకు అవగాహన అవసరం

విశాలాంధ్ర - కొమరాడ : కొండపోడు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాల నియంత్రణపై గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నట్టు కొమరాడ అడవి శాఖ అధికారి ఎస్. గౌరీ శంకర రాజు స్పష్టం చేశారు. మంగళవారం కొమరాడ సెక్షన్ పరిధిలోగల వివిధ గిరిజన గ్రామాల్లో అగ్ని ప్రమాదాలపై అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ గౌరీ శంకర్ రాజు మాట్లాడుతూ కొండచీపుర్లు, జీడిసాగు చేస్తున్న ప్రాంతాల్లో ఫలసాయం అయిపోయిన తర్వాత అగ్గిపెట్టడం గిరిజనులకు ఆనవాయితీగా వస్తోందన్నారు. మంటల కారణంగా కొండల్లో ఉండాల్సిన జంతువులు మైదాన ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు 100 గ్రామాల్లో గిరిజనులకు అవగాహన కల్పించామన్నారు. ముఖ్యంగా పోడు వ్యవసాయం చేసే సమయంలో గిరిజన రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అగ్గి మంటలు పెట్టరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ గార్డులు సత్యనారాయణ లక్ష్మణరావు రైతు రాజు గోపిక ఉన్నారు.

45 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - కురుపాం : జియ్యమ్మ వలస మండలం పిటి మండ పంచాయతికి చెందిన పల్లపుసిరిపి మరియు నడిపిసిరిపి గ్రామాలకు చెందిన వార్డు మెంబర్ కె.కస్తూరి, కె.ప్రశాంత్, రామయ్య, ఏమ్.సత్యం, జగ్గారావు, పి. గంధా రావు మొత్తం 45 కుటుంబాలకు చెందిన సభ్యులు మన కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి గారి మరియు పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు శ శత్రుచర్ల పరిక్షిత్ రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ పార్టీలోకి చినమేరంగి క్యాంప్ ఆఫీసులో చేరడం జరిగింది.

పనుకువలసలో ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం మండలం పనుకువలస గ్రామం లో ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెరుమాలి పిహెచ్ పరిధిలో వైద్య సిబ్బంది ఈ సురక్ష కార్యక్రమం కు వచ్చిన ప్రజలు కు వారి వారి అనారోగ్య సమస్యలు అడిగి పలు రకాల టెస్ట్ లు నిర్వహించి వారికి మందులు పంపిణి చెయ్యడం జరిగింది వైద్య అధికారులు తెలిపారు.

రూ.99.90 కోట్లతో జిల్లా కలెక్టరేట్ మంజూరు : కలెక్టర్

విశాలాంధ్ర పార్వతీపురం/ పార్వతీపురం టౌన్ : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని రూ.99.90 కోట్లతో మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జి.ఓ ఆర్.టి 65 ఉత్తర్వులను ఈ నెల 8వ తేదీన విడుదల చేసింది. సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం (ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్) ను అడ్డాపుశిలలో నిర్మించుటకు నిధులను మంజూరు చేసింది. రాష్ట్రంలో 13 జిల్లాల్లో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయాలు నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా రహదారులు, భవనాలు శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సమర్పించిన సవివరమైన నివేదిక మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త జిల్లాల్లో సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం నిర్మించాలని, అందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాలో మొదటి విడతలో నిర్మాణానికి ప్రతిపాదించి శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ పరిణామం.

ఉత్తర్వులు జారీ కావడం సంతోషం

సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. అడ్డాపుశిల వద్ద భూమిని ఎంపిక చేశామని, 59.80 ఎకరాల భూమిని కేటాయించామని చెప్పారు. భవన నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమై, వేగవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి ప్రక్రియ వేగవంతం కాగలదని ఆయన అన్నారు.

పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిసిసి డిఎం మహేంద్రకుమార్

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : పదవతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి శతశాతం ఉత్తీర్ణతకు కృషిచేయాలని జిసిసి డిఎం మహేంద్రకుమార్ అన్నారు. సోమవారం తోణాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ప్రత్యేక అధికారి హోదాలో సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతీ విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదవాలని సూచించారు. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన కోసం కృషిచేయాలని చెప్పారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సింహాచలం తో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిపై దృష్టి సారించి ఉత్తమ జిపిఏ ల సాధనే లక్ష్యంగా బోధించాలన్నారు. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషిచేయాలన్నారు.ప్రతీరోజూ ఒక సబ్జెక్ట్ పై స్లిప్ టెస్ట్ నిర్వహించాలన్నారు. సబ్జెక్ట్ లపై పట్టు వచ్చేంత వరకు విద్యార్థులపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.అనంతరం సాలూరు పట్టణం లో ఉన్న జిసిసి గోడౌన్ ను తనిఖీ చేసి స్టాకు వివరాలను గోడౌన్ ఇంఛార్జ్ ను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ హాస్టళ్లకు సరఫరా చేసే సరుకుల నాణ్యతను పరిశీలించారు.

రక్తహీనతను నివారించే దిశగా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - బెలగాం/గరుగుబిల్లి : రక్తహీనతను నివారించే దిశగా చర్యలు చేపట్టాలని డిఎంఓ డాక్టర్ టి.జగన్ మోహనరావు అన్నారు. గరుగుబిల్లి మండలం ఉద్దవోలు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వైద్య సేవలు వినియోగించుకుంటున్న వారి వివరాలు రికార్డులో పరిశీలించి వారి ఆరోగ్య సమస్యలు, అందజేసిన చికిత్సను తెలుసుకున్నారు. రోగులు తెలిపే ఆరోగ్య సమస్యలను రికార్డులో స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్తగా గుర్తించిన దీర్ఘకాలిక రోగులను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఎక్కువగా రక్తహీనతపై దృష్టి సారించాలని గర్భిణీలకు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికల్లో హీమోగ్లోబిన్ శాతం తక్కువగా గుర్తించిన వారికి నిర్దేశించిన చికిత్స అందజేస్తూ రక్తశాతం వృద్ధి చెందే వరకు పర్యవేక్షణ చేయాలని డాక్టర్ జగన్ మోహనరావు స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. అదేవిధంగా అవసరమైన వారికి సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. హీమోగ్లోబిన్ శాతం తరచుగా తక్కువగా ఉంటున్న మహిళకు శిబిరంలో జరిపిన సికిల్ సెల్ టెస్ట్ ను ఆయన స్వయంగా పరిశీలించారు.104 వాహనంలో మందులు, వైద్య పరికరాలను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో మంచానికి పరిమితమైన వృద్ధురాలి గృహ సందర్శన చేసి ఆరోగ్య పరిశీలన చేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలో జరిగిన చికిత్సా వివరాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కెకె సాగర్ వర్మ, హెల్త్ సూపర్ వైజర్ ఉదయకుమారి, వైద్య సిబ్బంది మౌనిక, ఈశ్వరి,104 సిబ్బంది దుర్గాప్రసాద్, రవి, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జోరందుకున్న టీడీపి గ్యారంటీ కార్యక్రమాలు

విశాలాంధ్ర - సీతానగరం : టీడీపి నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర ఆదేశాలు మేరకు మండలంలోని 35గ్రామ పంచాయతీలో క్లస్టర్ ఇంచార్జిలు బొమ్మినాయిని లక్ష్మనరావు, బుడితి శ్రీను, కె.రామకృష్ణనాయుడులఆధ్వర్యంలో బాబు భవిషత్ గ్యారంటీ కార్యక్రమం చురుగ్గా జరుగుతుంది. లోకేశ్ ఆధ్వర్యంలో బుదవారం పార్వతీపురంలోజరుగనున్న శంఖా రావం కార్యక్రమం దృష్ట్యా గతవారం రోజులుగా బాబు భవిషత్ గ్యారంటీ కార్యక్రమంను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్ష,కార్యదర్శులు పెంట సత్యం నాయుడు, రౌతు వేణు గోపాలనాయుడులు తెలిపారు.ఇదిలా ఉండగా లక్ష్మణరావు క్లస్టర్ పరిదిలో గుచ్చిమి గ్రామానికి చెందిన యువకుడు బూరాడ చిరంజీవి తనబూతు పరిదిలో గుచ్చిమి, తాన్నసీతారాంపురం గ్రామాల్లో శతశాతం కార్యక్రమం పూర్తిచేసినట్లు వారు తెలిపారు. ఇంటింటికి వెళ్లి అందరికీ టీడీపీ మ్యానిఫెస్ట్ గూర్చి, టీడీపి కార్యక్రమాలు గూర్చి, మహిళలు కోసం అమలు చేయనున్న పథకాలను వివరిస్తునట్లు వారు తెలిపారు.బూరాడ చిరంజీవి పనితీరును టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మండల టీడీపీ పార్టీ నేతలు అభినందించారు.బుదవారంనాడు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆద్వర్యంలో జరగనున్న శంఖారావం కార్యక్రమానికి పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు తరలి వెళుతున్నట్లు చిరంజీవి, లక్ష్మణరావులు తెలిపారు కార్యక్రమాలకు అనూహ్య స్పందన లభిస్తోందని తెలిపారు.

జేఈఈ మెయిన్లో ఉత్తరాంధ్ర టాపర్గా దనుకొండ శ్రీనిధి

విశాలాంధ్ర - కొమరాడ/పార్వతీపురం : జేఈఈ మెయిన్లో ఎన్టీఏ ర్యాంకింగులో ఉత్తరాంధ్రలో దనుకొండ శ్రీనిధి టాపర్గా నిలిచింది.కొమరాడమండలంలోని దళాయిపేట గ్రామానికిచెందిన దనుకొండ శ్రీనివాసరావు, సుశీలల రెండోఅమ్మాయి శ్రీనిధి(నెంబర్ :240310 153268) జేఈఈ మెయిన్ ఫలితాల్లో 300మార్కులకు 290 స్కోర్ సాధించి 99.99 పర్సన్ టైల్ సాధించి ఉత్తరాంధ్రలో టాపర్ గానిలిచింది.భౌతిక, రసాయన శాస్త్రాలలో వంద మార్కులకు వందమార్కులు, గణితంలో వంద మార్కులకు 99.99మార్కులు సాధించి టాప్ లో నిలిచింది. శ్రీనిధి తల్లిదండ్రులు ఇద్దరూ స్కూల్ అసిస్టెంట్లుగా నెలిమర్ల మండలం సారిపల్లి, దత్తిరేజేరు మండలం పోరలిలో పనిచేస్తున్నారు. శ్రీనిధి పదో తరగతి వరకు విజయనగరంలో చదవగా, విజయవాడలో ప్రస్తుతం ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఎంపీసీ గ్రూపు చదువుతుంది. శ్రీనిధి అక్క సాయిదీప్తి కర్నూల్లో ట్రిపుల్ ఐటి చదువుతున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. చిన్నారి శ్రీనిధికి మంచి ర్యాంకు రావడంపట్ల దళాయిపేటలో, కొమరాడ మండలంలో, విజయనగరంలోని పూల్బాగ్లో ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయసోదరులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

లోకేష్ శంఖారావం సభకు పెద్ద ఎత్తున తరలిరండి

విశాలాంధ్ర, - సీతానగరం : పార్వతీపురం నియోజకవర్గ పరిదిలోని బుదవారంనాడు చినబొండపల్లి- వెంకమ్మపేట మధ్యలో టీడీపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆద్వర్యంలో జరుగనున్న శంఖారావం సభకుపెద్ద ఎత్తున టీడీపీశ్రేణులు విచ్చేసి విజయవంతం చేయాలని మండల టీడీపి నాయకులు తెలిపారు.మంగళవారం స్థానిక సాలహరి ఇంటివద్ద టీడీపీ నాయకులు సమావేశాన్ని నిర్వహించి నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర ఆదేశాలు సూచనలు మేరకు కార్యక్రమానికి టీడీపీనాయకులు కార్యకర్తలు అభిమానులను తరలించేందుకు ఏర్పాట్లపై చర్చించారు. పెద్దఎత్తున టీడీపీ, జనసేన శ్రేణులు తరలి వచ్చేలా దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు పెంట సత్యం నాయుడు, సాలహరిగోపాల్,రౌతు వేణుగోపాల నాయుడు,రెడ్డి సింహాచలంనాయుడు, బొమ్మినాయిని లక్ష్మణ, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను,సోమిరెడ్డిరమేష్,గొట్టాపు అప్పారావు, తేరేజమ్మగరికయ్య, వాకాడ పారినాయుడు, పోల తిరుపతిరావు, తెంటు రామారావు, బలగ శ్రీనివాసరావు, మూడడ్ల వెంకటనాయుడు, చింతల సింహాచలం, యాండ్రాపు శ్రీనివాసరావు, యాల్ల రామినాయుడు, కంద్యాన రవీంద్రనాయుడు,కొల్లి సురేష్,ఉడమల సూర్యనారాయణ, భాస్కరరావు, కె.రామకృష్ణనాయుడు,రామారావు, ,జక్కుపకీరునాయుడు, మఠ్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ, యోగేశ్వరరావు, బర్ల వెంకటరమణ,ధనంజయ,వాసు, తేలు తిరుపతి, సబ్బానజగన్నాథం, ఎన్ సతీష్, వంజరాపు గుంపస్వామి, బి.శ్రీరాములు, తేలు శేఖర్, బోను శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రక్షిత మంచినీటి పథకాల నిర్వహణ పై శిక్షణ

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యం లో త్రాగునీటి పథకాల శక్తి సామర్థ్యం, విద్యుత్ బిల్లుల ఆదా పై ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆర్.డబ్ల్యు .ఎస్. ఎస్.ఇ బి.ఉమాశంకర్ ప్రారంభించారు. జిల్లాలోనిఆర్.డబ్ల్యు .ఎస్. ఇంజనీర్ లకు ప్రత్యక్షంగా, పంచాయితీ విస్తరణాధికారులకు ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన వర్కుషాపులో త్రాగునీటి పథకాల పటిష్టత , వాటిని సక్రమంగానిర్వహిస్తూ అదే సమయంలో విద్యుత్ బిల్లులు తగ్గింపునకు తీసుకోవలిసిన చర్యలు పై ఆర్.డబ్ల్యు .ఎస్. ప్రాజెక్ట్ డి.ఇ.ఇ. శ్రీ . వై. గోవిందరావు క్వాలిటీ డి.ఇ.ఇ. శ్రీ .పి. రమణ ప్రభాత్ లు పవర్ పాయింట్ ప్రేజంటేషన్ ద్వారా పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చారు. మంగళవారం డి.ఆర్.డి.ఎ సమావేశ భవనంలో జరిగిన వర్కుషాపులో ఆర్.డబ్ల్యు .ఎస్.ఎస్.ఇ శ్రీ బి. ఉమాశంకర్, ఇ.ఇ. ఎ. విద్యా సుందర రాజన్, డి.ఇ.ఇ.లు, ఎ.ఇ.ఇ.లు , ఇ.ఓ.పి.ఆర్.డి.లు,ఆన్ లైన్ ద్వారా జిల్లా పరిషద్ సి.ఇ.ఓ. కె. రాజకుమార్, డి.పి.ఓ. శ్రీధర రాజా లు పాల్గొన్నారు.

విద్యపై ఖర్చు భవిష్యత్ తరానికి పెట్టుబడి : రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

జెఎన్‌టియుజివిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విద్యపై ఖర్చుపెట్టే ప్రతీపైసా భవిష్యత్ తరానికి పెట్టుబడిగా తమ ప్రభుత్వం భావిస్తోందని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రికార్డు స్థాయిలో సుమారు రూ.73 వేల కోట్లను ఖర్చు చేశామని, అదీ విద్యకోసం తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత అని అన్నారు. స్థానిక జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు. సుమారు రూ.3.25 కోట్లతో నిర్మించిన బాలికల హాస్టల్ భవనాన్ని, ఒక్కొక్కటి రూ.1.25 కోట్లతో నిర్మించిన సివిల్, మెటలర్జీ లేబరేటరీ భవనాలను ప్రారంభించారు. సుమారు రూ.3.80 కోట్లతో నిర్మించనున్న వైస్ ఛాన్సలర్ లాంజ్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో విశ్వవిద్యాలయ మ్యాగ్జైన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, మన విద్యార్థులను ప్రపంచస్థాయి విద్యార్థులుగా తీర్చిదిద్దడమే ఆయన లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం, ట్యాబ్‌ల పంపిణీ, సిబిఎస్‌సి సిలబస్, ఐబిఎం తో ఒప్పందం తదితర కార్యక్రమాలను వివరించారు. ఉన్నత విద్యకోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలోనే ఆన్‌లైన్ విధానంలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రపంచంలోని పలు ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని, ఎడెక్స్ కార్యక్రమం ద్వారా సుమారు 2వేల ఆన్‌లైన్ కోర్సులను రాష్ట్ర విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించి నట్లు తెలిపారు. కోర్సు ఫీజులను సైతం ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. అలాగే రాష్ట్రంలోని 40 వేల మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కోసం ప్రముఖ కంపెనీలతో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఇంటర్న్‌షిప్ కాలంలో విద్యార్థులకు స్టైఫండ్ కూడా వస్తుందన్నారు. ఈ రెండు కార్యక్రమాలను ఈ నెల 16న ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని మంత్రి వెల్లడించారు. విద్యాసంస్థల్లో పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించడంతోపాటు అవసరమైనంతమంది ఉపా ధ్యాయులు, అధ్యాపకులను కూడా నియమిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగానే సుమారు 2,200 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అధ్యాపకుల ఖాళీల భర్తీ చేపట్టామన్నారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయాన్ని ప్రపంచస్థాయి యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, విజయనగరం జిల్లాను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతోందన్నారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాల, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంతోపాటు బాటు మరెన్నో ఉన్నత విద్యాసంస్థలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. ఉత్తర కోస్తా జిల్లాలకు విజయనగరం విద్యాకేంద్రంగా మారిందని పేర్కొన్నారు. కళలకు రాజధానిగా బాసిల్లుతోందన్నారు. జిల్లాలో నైపుణ్య శిక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పారు. జెఎన్‌టియుజివి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, మంత్రి బొత్స సహకారంతో 2007లో ఏర్పాటైన జెఎన్‌టియుకె, అంచెలంచెలుగా అభివృద్ధి చెంది, మళ్లీ మంత్రి సహకారంతోనే 2022లో విశ్వవిద్యాలయంగా రూపుదాల్చిందని చెప్పారు. యూనివర్సిటీలో ప్రస్తుతం 1668 మంది విద్యార్థులు ఉన్నారని, వీరిలో 1546 మంది హాస్టల్‌లోనే ఉండి చదువుకుంటున్నారని చెప్పారు. బాలుర కోసం మరో హాస్టల్‌ను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీ నుంచి జాతీయ రహదారి వరకు సుమారు రూ.5కోట్ల ఖర్చుతో డబుల్ రోడ్డు, ఎడి ఆడిటోరియం, ఎగ్జామినేషన్ హాలు, వాటర్ ట్యాంకు పనులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో మంత్రి బొత్స సహకారం మరువలేనిదని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో జెఎన్‌టియుజివి రిజిస్ట్రార్ డాక్టర్ జయసుమ, ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీకుమార్, వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.గురునాథ్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బి.రాజేష్, డి.వెంకటరావు, డాక్టర్ ఎం.శశిభూషణరావు, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు 135వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయ నగరం రూం ల్ : తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయ నగరం మండలం గుండాలపేట గ్రామంలో మంగళవారం భారత కోకిల సరోజినీ నాయుడు 135వ జయంతి నిర్వహించడం జరిగింది. ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డేపల్లి రామకృష్ణారావు మాట్లాడుతూ నేటి స్త్రీ జాతికి మణి మకుటం, స్వాతంత్ర సమర యోధురాలు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర తొలి గవర్నర్ గా అనేక సేవలం దించారని కొనియాడారు. బాల్యం లోనే ఆంగ్లంలో కవితలు రాసి ఎన్నో మన్ననలు పొందారని, నేటి బాలలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్ రావు, కంది రమా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మిపురంలో 105 మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వడ్డి గోవింద వద్ద 105మద్యం బాటిళ్లను పటు కున్నట్లు ఎస్ఐ ఎం రాజేష్ తెలిపారు. ఏ ఎస్ఐ లంక శ్రీనివాస రావు కేసు నమోదు చేసి పట్టుకున్న వ్యక్తిని రిమాండుకు తరలించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హబీబ్,రామకృష్ణ, పోలీసు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలో గల ఎం ఆర్ నగరం గ్రామం ఫిబ్రవరి 16 జరగబోవు గ్రామీణ భారత్ బందును విజయవంతం చేయాలని పార్వతీపురం మండలంలో పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘాలు నాయకులు బంటు దాసు బుడితి అప్పలనాయుడు అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు బొత్స నరసింహారావు సామాజిక చైతన్య వేదిక నాయకులు పాలక రంజిత్ కుమార్ అఖిలభారత వ్యవసాయ గ్రామ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.సంగం వెలమల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం నియోజకవర్గ పరిదిలోని బుదవారంనాడు చినబొండపల్లి-వెంకమ్మపేటమధ్యలో టీడీపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగనున్న శంఖారావం కార్యక్రమానికి పెద్దఎత్తున టీడీపీశ్రేణులు విచ్చేసి విజయవంతం చేయాలని మండల టీడీపి అధ్యక్ష, కార్యదర్శులు బోనుదేవీ చంద్రమౌళి, గొరజాన చంద్రమౌళిలు తెలిపారు తెలిపారు. నియోజక వర్గ బోనెల విజయ్ చంద్ర ఆదేశాలు, సూచనలు మేరకు కార్యక్రమానికి టీడీపీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలను పెద్దఎత్తున తరలించేందుకు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. పెద్దఎత్తున టీడీపీ, జనసేన శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బలిజిపేటలో: పార్వతీపురం మండలంలోని బుదవారం నాడు చినబొండపల్లి - వెంకమ్మపేట మధ్యలో టీడీపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగనున్న శంఖారావం కార్యక్రమానికి పెద్దఎత్తున టీడీపీశ్రేణులు విచ్చేసి విజయవంతం చేయాలని మండల టీడీపి అధ్యక్షులు పెంకి వేణుగోపాలనాయుడు పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రములో టీడీపీ నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు.బుదవారం సమావేశానికి పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు తరలి రావాలని కోరారు.

సీతంలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధు రాలు, మహిళా చైతన్యానికి, స్వతంత్ర వ్యక్తిత్వానికి ప్రతీక సరోజినీ నాయుడు మహిళల అభివృద్ధిలో భారతీయ సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా ఆమె పోషించిన కీలక పాత్రకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న ఆమె జన్మదినాన్ని భారత ప్రభుత్వం జాతీయ మహిళా దినోత్సవంగా 2014లో ప్రకటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ్ రావు మాట్లాడుతూ మహిళలందరూ సరోజినీ నాయుడు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని మీరంతా వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా విద్యార్థులకు, అధ్యాపకులకు వివిధ పోటీలను నిర్వహించి వారికి బహుమతులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సోంపురం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరం విజయవంతమయింది. ఈ వైద్య శిబిరంలో వైద్యనిపుణులు డాక్టర్ పి.శివాని, డాక్టర్ బి శ్రీసత్య శ్రీనివాస్, డాక్టర్ బి మౌనిక, డాక్టర్ సిహెచ్ ఈశ్వం రావు, తదితరులు వివిధ రోగాలకు సంబందించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 455మంది రోగులు హాజరు కాగా ఉచిత రీతిన వైద్య సేవలు అందించారు. అలాగేవైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో వైద్య చికిత్సలు అందించేందుకు ముగ్గురిని, కంటి వైద్య చికిత్సలకు ఇద్దరిని రిఫర్ చేశారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు, ఎంపీటీసీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు తొండవరపు మల్లేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి నాగమణి, ఆస్పత్రి హెచ్ ఎస్ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

పలు సమస్యలపై కమిషనర్‌కి వినతి పత్రం

విశాలాంధ్ర - రాజాం : రాజాం పురపాలక సంఘ పరిధిలో ఉన్న పారిశుద్ధ్య పనులు మెరుగుపరుచుట, మరియు మౌలిక వసతులు కల్పన చేయుటకు,విద్య, వైద్యం, వ్యాపార రంగాలలో దినదిన అభివృద్ధి చెందుతున్న మన రాజాం పురపాలక సంఘం పరిధిలో ఉన్న వార్డు సచివాలయాలను ప్రతి నెలకొకసారి క్షేత్ర స్థాయిలో సందర్శించి వార్డు సచివాలయ సిబ్బంది పని తీరును, వార్డు ప్రజలకు అందుతున్న సేవలను, సిబ్బంది కొరతను గుర్తించడం, అదే సమయంలో సిబ్బందితో కలిసి వార్డు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సిమెంట్ రోడ్లు, కాలువలు, డ్రైనేజీలు మొరిగినీటి వ్యవస్థ, వీధిలైట్లు, పారిశుద్ధ్యం మొదలగునవి పరిశీలించి వాస్తవాన్ని ప్రభుత్వానికి నివేదించడం, ఈ వేసవికాలం సిమెంట్ కాంక్రీట్ పనులకు అనుకూల సమయం కావున మన్యశ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా స్థానిక సంస్థలకు ఇస్తున్న నిధులను సకాలంలో సద్వినియోగం చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ఉన్న 24 వార్డులలో నిరంతరం (అంతరాయం లేకుండా) త్రాగునీరు సరఫరా చేయాలని అవసరమైన చోట్ల ప్రత్యన్నయ్య ఏర్పాట్లు చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున, పట్టణ ప్రజానీకం తరఫున బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మిత్తిరెడ్డి మధుసూదన్ రావు. రాజాం కమిషనర్ జె. రామప్పలనాయుడు కి వినతిపత్రం అందించడం జరిగినది.

శ్రీ ఆది వరాహస్వామి దేవాలయం శంకుస్థాపన

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండల పరిధిలోగల దత్తి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో నేడు అనగా బుధవారం ఉదయం 10:58 నిమిషాలకు శ్రీ ఆది వరాహ స్వామివారి దేవాలయం శంకుస్థాపన జరుగునని ఆలయ అర్చకులు శ్రీమత్ కందాడ హరికృష్ణమాచార్యులు మంగళవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పెంకు తిరుపతి నాయుడు, లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు.

సత్య కళాశాల కిక్ బాక్సింగ్ విద్యార్థులకు బంగారు, రజిత పతకాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో పవర్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ కోచ్ శ్రీ. సంతోష్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఇటీవల ఫిబ్రవరి 10, 11 తారీఖులు పార్వతీపురంలో జరిగిన ఒకటవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అమెచ్యూర్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో ఐదు మంది విద్యార్థులు బంగారు పతకాలు, ముగ్గురు రజిత పతకాలు పొందారు.ఈ పోటీలను పార్వతీపురం కిక్ బాక్సింగ్ అసోసియేషన్, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ స్పోర్ట్స్ గవ్నమెంట్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా నిర్వహించారు.బంగారుపతకాలు పొందిన వారిలో యూ. దుర్గా రవి 48 కేజీలు 105 పౌండులు, ఎ.చంద్రమౌళి 54 కేజీలు, 118 పౌండులు, ఆర్. వంశీ వరుణ్ 48 కేజీలు, 105 పౌండులు, పి.భార్గవ్ 50 కేజీలు, 110 పౌండులు, ఎన్. మధు 55 కేజీలు మరియు 122 పౌండులు రజిత పతకాలు వివరాలు పి. హేమంత్, 48 కేజీలు, 105 పౌండులు, కే. శివ గణేష్, 61 కేజీలు, 135 పౌండులు, వై. భూలోక్, 57 కేజీలు మరియు 126 పౌండులు ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి.సాయి దేవ మణి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసరు ఎం.ఉదయ్ కిరణ్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు. శశి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఏపీవో

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని గజపతినగరం పంచాయతీ శివారు ఎం వెంకటాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సిహెచ్.రామారావుమంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లను పరిశీలించారు కనీస వేతనం పొందడానికి కొలతల ప్రకారం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకుంటున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి

విశాలాంధ్ర - కొమరాడ : పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ తనకు వచ్చిన నెల జీతం లోని సగానికి పైగా పేద ప్రజలకు సాయం పేద ప్రజల కోసం కృషి చేస్తూ కృష్ణ మూర్తి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. మంగళవారం కొమరాడ మండలంలోని కునేరు, కొండకునేరు తుమ్మలవలస , రామ భద్రపురం గ్రామాలకు చెందిన హరిజన గిరిజన 45 మంది వృద్ధులకు మరియు మహిళలకు రగ్గులు (దుప్పట్లు), స్టీలు గ్లాసులు పంపిణీ చేశారు. భారత కోకిల, సంఘ సంస్కరణ కర్త, భారత దేశానికి మొట్టమొదటి మహిళా గవర్నర్ అయిన సరోజని నాయుడు పుట్టినరోజు సందర్భంగా పార్వతీ పురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కోమిరి కృష్ణమూర్తి హెడ్ కానిస్టేబుల్ 1273 గారు గ్రామ పెద్దలైన కేతిరెడ్డి భాస్కరరావు, కరకవలస శ్రీనివాసరావు, కే.నారాయణ, రాజు, రాము సమక్షంలో పేద ప్రజలకు సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతినెల తన జీతం నుంచి సగానికి పైగా పేద ప్రజల కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తిని గ్రామస్తులతో పాటు మండలంలోని అభినందించారు.

లోకేష్ శంఖారావ సభను జయప్రదం చేయండి : కిమిడి నాగార్జున

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈనెల 15న, మధ్యాహ్నం రెండు గంటలకు చీపురుపల్లి కనక మహాలక్ష్మి ఆవరణలో తలపెట్టే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాల్సిందిగా చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున పిలుపునిచ్చారు. మెరక ముడిదాం మండల కేంద్రంలో మంగళవారం కార్యకర్తలతో సమావేశమైనటువంటి కిమిడి నాగార్జున మాట్లాడుతూ ఆరోజు అధిక సంఖ్యలో మండల స్థాయి నాయకులు కార్యకర్తలు చేరికలు ఉంటాయని, కనుక ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు అధిక సంఖ్యలో సభకు హాజరు కావలసిందిగా కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సభ నియోజకవర్గ స్థాయిలో ఇదే ప్రథమం కావడంతో తెలుగు తమ్ముళ్లు జోష్ మొదలైంది. ఏది ఏమైనప్పటికీ నారా లోకేష్ సభచీపురుపల్లి నియోజక వర్గంలో మొదటి సారిగా పెట్టడంతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెట్టినట్లు అయింది అని చెప్పక తప్పదు.

నారా లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర, శృంగవరపుకోట : ఈనెల 17వ తేదీన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగనున్న శంఖారావం సభను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ పిలుపునిచ్చారు. ఎస్.కోట టీడీపీ పార్టీ కార్యాలయంలో గొంప క్రిష్ణ మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం రాత్రికి లోకేష్ శృంగవరపుకోట చేరుకొని, ఇక్కడే బస చేస్తారని తెలిపారు. శనివారం ఉదయం 08.00 గంటలకు వేపాడ మండలంలోని సోంపురం జంక్షన్ వద్ద జరిగే సభను విజయవంతం చేసేందుకు పెద్దఎత్తున టీడీపీ, జనసేన శ్రేణులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లగుడు రవి కుమార్ (జామి టీడీపీ మండలం పార్టీ అధ్యక్షులు), గొరపల్లి రాము (కొత్తవలస టీడీపీ మండలం పార్టీ అధ్యక్షులు), రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), రెడ్డి పైడి బాబు (మాజీ మండల పార్టీ అధ్యక్షులు-జామి), గుమ్మడి భారతి (నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు), జనపరెడ్డి ఈశ్వరరావు (మాజీ సర్పంచ్ బొద్దాం, విశాఖ పార్లమెంట్ కమిటీ మెంబెర్), మాదిబోయిన మంగరాజు(ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), ఆడారి ఉమామహేశ్వరరావు (గోపాలపల్లి సర్పంచ్), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), కోరుకొండ శ్రీనివాస్ రావు(వసి మాజీ సర్పంచ్), మండా త్రినాథ్ (మామిడిపల్లి పార్టీ ప్రెసిడెంట్)తూరిబిల్లి శ్రీరాములు,వల్లపు ఈశ్వరరావు (మండల పార్టీ కార్యదర్శి) సత్యనారాయణ(ధర్మవరం), కిలపర్తి హరి (ఐటీడీపీ అధ్యక్షులు-ఎస్.కోట), గోరుపోటు వెంకటరమణ (మాజీ ఎంపీటీసీ - సోంపురం), సిరికి రమణ (ఆతవ మాజీ సర్పంచ్), మంచిన అప్పలసూరి (మాజీ సర్పంచ్ ఆకుల సీతంపేట), కొట్టన అర్జున రావు (మాజీ వైస్ ప్రెసిడెంట్ వీలుపర్తి), సేనాపతి గణేష్ (ఐటీడీపీ వేపాడ మండల ప్రెసిడెంట్), వై. సూర్యం (కరకవలస), శృంగవరపుకోట నియోజకవర్గంలోని తెలుగుదేశం మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డ్ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు..

పేదలందరికీ ఇల్లు రిజిస్ట్రేషన్ పనులు వేగం చేయండి

మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి

విశాలాంధ్ర - బొబ్బిలి : వార్డు సచివాలయ సిబ్బంది విధులు సక్రంగా నిర్వర్తించాలని, నవరత్నాలు అందరికీ ఇల్లు పథకంలో ఇల్లు రిజిస్ట్రేషన్ పనులు వేగవంతం చేయాలని , పట్టణంలో పారిశుధ్యం మెరుగకు సంబంధిత సిబ్బంది చర్యలు చేపట్టాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ ఎల్. రామలక్ష్మి అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా పర్యావరణ ఇంజనీరు, రూట్ సూపర్వైజర్లు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో గెస్ట్ హౌస్ కాలనీ ఇందిరమ్మ కాలనీ మరియు జగనన్న కాలనీ లేఅవుట్ లలో పర్యటించారు. ఇందిరమ్మ కాలనీలో కాలువలు మరియు రోడ్లను పరిశీలించి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని రోడ్ల పైన చెత్తలు లేకుండా చూడాలని ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు పాల్గొన్న శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ కాలనీ సచివాలయంలో జరుగుతున్న నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి త్వరితగతిన రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సంబంధిత సెక్రటరీలకు ఆదేశించారు.

పదవ తరగతి విద్యార్థులు సత్తా చాటాలి

విశాలాంధ్ర - బెలగాం : జిల్లాలో వెనుకబడిన తరగతుల (బిసి) సంక్షేమ శాఖ వసతి గృహాల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షలలో సత్తా చాటాలని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఎస్. కృష్ణ అన్నారు. జిల్లాలో బిసి సంక్షేమ శాఖ వసతి గృహాల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై మంగళవారం పార్వతీపురం ప్రభుత్వ బ్రాంచ్ ఉన్నత పాఠశాలలో పునశ్చరణ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిసి సంక్షేమాధికారి మాట్లాడుతూ బిసి సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు రానున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. 10వ తరగతి కీలకమని తద్వారా ఉన్నత స్థాయికి విద్యార్థులు చేరుకోవాలని సూచించారు. ఇప్పటికే వసతి గృహాల్లో 10వ తరగతి విద్యార్థులు చదువుకునేందుకు పాఠశాల అనంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం, ఆంగ్లంలో మెళకువలు, తర్ఫీదు అవసరమని సంబంధిత అంశాల్లో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎబిసిడబ్ల్యుఒ ఎస్.సాంబమూర్తి, జిల్లా బిసి వసతి గృహాల వార్డెన్లు, పాల్గొన్నారు.

చుక్కవలలో పారిశుధ్య లోపం

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో చుక్కవలస గ్రామంలో మేని వీధికి చెందిన యాదవులు విలేకర్ల తో మాట్లాడుతూ మా గ్రామం లో పారిశుధ్య లోపం తీవ్రంగా ఉందని గత సంవత్సరం నుంచి పూడికలు తీయలేదు అని చెత్త, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోయి కాలువలు నిండి మా ఇళ్లల్లోకి మురికి నీరు వచ్చేస్తుంది అని ఆవేదన చెందారు.అలాగే దోమలు ఈగలు ప్రజల మీద పడి కుట్టి విషజ్వరాలు కూడా వ్యాపిస్తున్నాయి అని మా గ్రామ సెక్రటరి కి ఎన్ని సార్లు చెప్పినా ఇదిగో తీస్తాం, అదిగో తీస్తాం అనడమే తప్ప పట్టించుకోవడం లేదని చెప్తున్నారు.ఇదే కాకుండా మా గ్రామం లోకి వచ్చేటప్పుడు ఊరు ముందే బి టి సిమెంట్ రోడ్ పై నడిచి వచ్చేటప్పుడు ముక్కు మూసుకుని రావాల్సిందే,ఎందుకు అంటే రోడ్ కు ఇరు వైపులా మరుదొడ్లు, అక్కడే పలురకాల ఇంజక్షన్ బాటిల్స్, ప్లాస్టిక్ వ్యర్థాలు వేసేస్తున్నారు.ఎటు చూసినా మా వీధి మీదకు దుర్వాసన వస్తుంది అని దీని కారణం గా చాలా ఇబ్బందులు పడుతున్నాం అని వెంటనే ఉన్నత అధికారులు దృష్టి పెట్టాలని కోరుకుంటున్నాం అని ఆ గ్రామానికి చెందిన వంజరాపు పోలయ్య,అల్లబోయిన తవిటయ్య, అల్లబోయిన చిన్నప్పుడు,దుర్గారావు వీరి తో పాటు పలువురు విలేకర్ తో తెలిపారు.ఈ విష్యం పై ఆ గ్రామ సెక్రెటరీ రామారావు ను వివరాలు కోరగా త్వరలోనే తీయిస్తామని మాట దాటివేస్తున్ననారు.

సురేష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేసిన యు.పి.రాజు

విశాలాంధ్ర - రాజాం : జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ గా నియమితులైన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రముఖ వ్యాపార వేత్త పోగిరి సురేష్ బాబు ను తమ స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేసిన రాజాం నియోజక వర్గం నాయకులు యు.పి.రాజు. ఈ సందర్భంగా పోగిరి సురేష్ బాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలనీ కోరారు. యు.పి.రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి గెలుపే దిశగా టీడీపీ క్యాడర్‌తో కలిసి పని చేస్తామని అన్నారు.యు.పి.రాజుతో పాటు నాలుగు మండలాల నాయకులు గోవిందరావు, బాలకృష్ణ, శ్రీధర్, రాంబాబు, అప్పలనాయుడు, రాజారావు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఏం జరిగిందో..!

జగనన్న వద్దకు ఎస్‌కోట టిక్కెట్ పంచాయతీ

ఎమ్మెల్యేతోపాటు అసమ్మతి నేతలతో సిఎం ముఖాముఖి

ఏం జరిగిందో తెలియక క్యాడర్‌లో అయోమయం

విశాలాంధ్ర - జామి : అంతా అనుకున్నట్టుగానే ఎస్‌కోట వైసీపీ టిక్కెట్ రగడ చివరకు ముఖ్యమంత్రి జగన్ వద్దకు చేరింది. ఇప్పటి వరకు ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీగా పోరు సాగింది. కొంతకాలం ఎడమొహం పెడమొహంగా ఉన్న ఇద్దరు కొంతకాలం నుంచి నువ్వా ..నేనా అనే రీతిలోకి మారిపోయారు. చివరకు నేను ఈఎమ్మెల్యేకు మద్దతుగా పనిచేసేది లేదంటూ ఎమ్మెల్సీ ఇందుకూరురఘురాజు బహిరంగంగానే చెప్పారు. అయినా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాత్రం తమ అధిష్టానం పెద్దలను నమ్ముకున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వివాదం కాస్తా పెద్దదిగా మారింది. జిల్లా పెద్దలుగా ఉన్న బొత్స సత్యనారాయణకు, రీజనల్ కోఆర్డినేటర్‌గా ఉన్న వైవి, సుబ్బారెడ్డి వద్దకు అనేక సార్లు ఎమ్మెల్యే వద్దంటూ ఎమ్మెల్సీ వర్గీయులు ఫిర్యాదు చేసారు. కానీ వీరంతా ఈవిషయంపై పెద్దగా దృష్టి సారించకపోవడంతో రఘురాజు వర్గీయులు తీవ్ర అసంతృప్తితో రగిలి పోతున్నారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈవివాదం మంచిది కాదని నిర్ణయించు కున్న పెద్దలు నియోజకవర్గానికి సంభందించిన ఎమ్మెల్యే కడుబండిని, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజును, రాష్ట్ర వెలమ కార్పోరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబును తాడేపల్లికి రమ్మంటూ ఆదేశాలు వచ్చాయి. అంతే హుటాహుటీన అందరూ తాడేపల్లి చేరుకున్నారు. వీరితోపాటు జిల్లా పార్టీ అధ్యక్షుడు చిన్నశ్రీను సైతం వెళ్ళినట్లుగా సమాచారం.

జగనన్న ఏం చెప్పారో..?

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతోపాటు నెక్కలి నాయుడుబాబు, చిన్నశ్రీనుతోనూ జగన్ పదినిమిషాలు మాట్లాడినట్లుగా సమాచారం. ఈఎన్నికలు కేవలం జగన్ ఎన్నికలుగా భావించాలని, శ్రీనుకు పూర్తి స్థాయిలో మద్దతుగా పనిచేయాలని,పార్టీ అధికారంలోకి వస్తేమీకు మరింత మేలు కలుగుతుందని అసమ్మతి నేతలతో జగన్ నచ్చజెప్పినట్లుగా తెలిసింది.

తమ అధినేత ముందు అసమ్మతి నేతలు ఏం మాట్లాడలేకపోయినట్లుగా భోగట్టా. అధినేత వద్ద అలాగే సార్ అంటూ అంగీకరించినట్లుగా తెలిసింది. ప్రస్తుతం ఈ అంశాలు నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారాయి. జగన్ మాటకువిలువ ఇచ్చి గతంలో మాదిరిగా కడుబండికి మద్దతుగా నిలుస్తారో, లేదో త్వరలోనే తేలిపోతుంది అని కార్యకర్తలు గుసగుసలాడు కుంటున్నారు. అభ్యర్థిగా కడుబండి శ్రీనివాసరావు ఖరారు కావడంతో మరోవైపు వైసీపీ క్యాడర్‌లో మరింత ఉత్సాహం నెలకొంది.

ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర - విజయనగరం. టౌన్ : ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు కే జోగారావు అన్నారు మంగళవారం స్థానిక అమర్ భవన్ లో ఎస్టియు అత్యవసర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కే జోగారావు మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేసి వెంటనే ఓపిఎస్ పునర్ధరించాలన్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేసే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి చిప్పాడ సూరిబాబు మాట్లాడుతూ అప్రెంటిస్ విధానం అమలు విధానాన్ని విరమించుకోవాలని జీవో నెంబర్ 117 రద్దు చేయాలన్నారు. గ్రాట్యూటీ కి సంబంధించిన పదవీ విరమణ చేసిన వారికి తక్షణమే డబ్బులు జమ చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ వి గోవిందరావు, డి.శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం ఏ స్వామి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పి రాంబాబు ,కార్యదర్శి పి రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం దృష్ట్యా గ్రామీణ స్థాయిలోనే అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - బెలగాం : ప్రజారోగ్యం దృష్ట్యా గ్రామీణ స్థాయిలోనే అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన జియ్యమ్మవలస మండలం అల్లువాడ గ్రామంలో ఎఫ్టిపి, రావాడ రామభద్రపురం పిహెచ్సి,చినమేరంగి సిహెచ్సిలో ల్యాబ్ లను మంగళవారం తనిఖీ చేశారు. అల్లువాడలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో రోగులకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, పరీక్షలను పరిశీలించారు. అక్కడ దీర్ఘ కాలిక రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిశీలన చేశారు. మీ గ్రామంలోనే అన్ని రకాల మందులు, పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు, ఎత్తు ఆరోగ్య వివరాలు నమోదు రికార్డులు తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. పిల్లల బరువును స్వయంగా పరిశీలించారు. అనంతరం డాక్టర్ జగన్ మోహనరావు ఆర్ఆర్ బి పురం పిహెచ్సిలో ల్యాబ్ పరీక్షలు, ఒపి వివరాలు పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య సమస్యను తెలుసుకున్నారు. ప్రతీ రోజూ వైద్య పరీక్షల నిమిత్తం పలు ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు పిహెచ్సికి వస్తుంటారు, వారి సమస్యలను స్పష్టంగా తెలుసుకొని తగు చికిత్స అందజేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేశారు. అదేవిదంగా చినమేరంగి సిహెచ్సిలో ల్యాబ్ పరీక్షల రికార్డులు తనిఖీ చేసి ప్రతీ రోజూ చేపడుతున్న జ్వర నిర్ధారణ పరీక్షలు, నివేదికలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల్లో,క్షేత్ర స్థాయిలో మలేరియా, డెంగ్యూ జ్వరాలు గుర్తిస్తే వెంటనే చికిత్స అందజేసి వివరాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శంకర్, డాక్టర్ జగదీష్, ఎఎంఓ సూర్యనారాయణ వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

శ్రీ చైతన్యలో వార్షిక క్రీడోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విద్యార్థినీ, విద్యార్థులకు విద్యతో పాటుగా క్రీడలకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని క్రీడల ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం దృఢత్వం పొందడమే కాకుండా నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడిని జయించేందుకు విజయాన్ని సాధించేందుకు కూడా బాల్య దశ నుండే క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తిని అభివృద్ధిని కలిగించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని స్థానిక టూ టౌన్' సర్కిల్ ఇన్స్పెక్టర్ కోరాడ. రామారావు మంగళవారం శ్రీ చైతన్య పాఠశాలలో జరిగిన క్రీడా వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల క్రీడలను తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులలో ఉండే నిగూఢమైన క్రీడాశక్తిని పెంపొందించేందుకు ఉత్తమ విద్యతో పాటుగా ఈ క్రీడలను శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిర్వహిస్తున్నవని" తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ వివిధ రకాల క్రీడలను ముఖ్యంగా కోలాటం పిరమిడ్స్ లాంటి ఎన్నెన్నో క్రీడలను విద్యార్థులకు పోటీగా ఈ క్రీడో త్సవాలలో నిర్వహించడమే కాకుండా ఇందులో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించామని క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకుప్రశంసా పత్రాలను బహుమతులను ముఖ్య అతిథి అందజేశారని తెలియజేశారు. ఈ క్రీడలలో శ్రీ చైతన్యపాఠశాలల జోనల్ వ్యాయామ ఉపాధ్యాయుడు, పి.వాసు, వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాల డీన్లు. సత్యనారాయణ, సాయి కిషోర్, సూర్యచంద్ర, అప్పల నాయుడు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ వర్గం పాల్గొన్నారు.

17న పోలిపల్లి' అమ్మవారి జాతర ముహూర్తపు రాట

విశాలాంధ్ర - రాజాం : ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు రాజాం లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల 'ముహూర్తపు రాట' ఈ నెల 17 వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరుగునని ఈవో బీవీ.మాధవరావు తెలిపారు. అర్చకుడు వేమకోటి సూర్యనారాయణ శర్మ, అనువంశిక ధర్మకర్త వాకచర్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరుగునని మాధవరావు చెప్పారు. ముహూర్తపు రాట పూజ జరిగినప్పటి నుంచి జాతర ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు.మార్చి నెల 17,18,19 లలో జాతర మహోత్సవాలు జరుగుతాయన్నారు. భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆయన కోరారు.

నేషనల్ ఇన్స్పైర్ అవార్డుకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - గరివిడి : 2023-24 సంవత్సరం డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ స్కీంకు సంబంధించి ఐదు ప్రాజెక్టులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండలక్ష్మీపురం, గరివిడి మండలం ఎన్నికైనది. దీనిలో ప్రతి ప్రాజెక్టుకు పదివేల రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులో దాసరి హేమలత (9వ తరగతి) చీమలమంగ (9వ తరగతి) చింతాడ సంధ్య (పదవ తరగతి) ఇలకల గీత (పదవ తరగతి) వట్టికాల వైష్ణవి (పదవ తరగతి) సెలెక్ట్ అయ్యారు. పై విద్యార్థులు నేషనల్ ఇన్స్పైర్ అవార్డుకు మా పాఠశాల నుండి ఎంపిక కాబడినందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి బాబురావు గారు మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమానికి బాధ్యులైన సైన్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు ఒమ్మి సురేష్ బాబు మరియు బంగారు దొరల కృషిని పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కమిటీ సభ్యులు ఉపాధ్యాయులను అభినందించిరి.

మహిళా మిలటరీ పోలీస్‌గా ఎంపికైన స్వప్నరాణి

విశాలాంధ్ర - బలిజిపేట : సాధనతో సాకారం కానిదేదీ లేదని రుజువు చేసింది బలిజిపేట మండలం చిలకలపల్లి గ్రామనికి చెందిన ఉరిటి స్వప్న రాణి .మహిళా విభాగం లో మిలటరీ పోలీస్ గా స్వప్న రాణి ఎంపికై తనలాంటి వారికెందరికో మార్గదర్శకంగా నిలుస్తోంది.తండ్రి తిరుపతి 108లో కాంట్రాక్టు చోదకునిగా పనిచేస్తున్నారు.కుటుంబం కోసం తండ్రి పడుతున్న కష్టాన్ని చూసిన స్వప్న రాణి కేంద్ర ప్రభుత్వం అగ్ని వీర్ కు దరఖాస్తు చేసి దానికి సంబంధించి బెంగుళూరులో ఆరు నెలల పాటు శిక్షణ తీసుకుని ,అనుకున్న లక్ష్యం సాధించింది.స్వప్న రాణిని స్థానిక శాసన సభ్యులు అలజంగి జోగారావు ,జెడ్పిటిసి రవికుమార్,సర్పంచ్ సుధాకరరావు,యువజన నాయకులు టి ప్రసాదరావు,వైస్ సర్పంచ్ పి శేషగిరిరావు,చిప్పాడ,శ్రీను,సత్యవరపు వాసుదేవరావు స్వప్న రాణి ని అభినందించారు.

ఒక శాతం సెస్‌ను జమ చేయాలి : డి.ఆర్.ఓ ఎస్.డి అనిత

విశాలాంధ్ర - విజయనగరం : ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో జరిగే నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు చెల్లించే బిల్లుల్లో ఒక శాతం సెస్ ను ప్రతి నెల నిర్మాణ మండలికి అందజేయాలని డి.ఆర్.ఓ అనిత తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళ వారం భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం 1996 పై సమీక్షా సమావేశం నిర్వహించారు. సెస్ వసూలుపై సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న డి ఆర్.ఓ మాట్లాడుతూ పలు నిర్మాణ పనులు చేపట్టే ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం కింద ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ భవన, ఇతర నిర్మాణాల మీద వచ్చే ఆదాయంలో ఒక శాతం సెస్ ను మండలికి జమ చేయాలన్నారు. ఒక శాతం సెస్ వసూళ్లపై మండలికి కార్మిక శాఖ ప్రతి నెలా నివేదికను యాన్యూవల్ రిటర్న్లను పంపాలని చెప్పారు. ఒక శాతం సెస్ మండలికి సక్రమంగా జమ చేస్తున్నారా లేదా నివేదికలు పంపుతున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. కార్మిక శాఖ వారు రూపొందించిన ప్రొఫార్మ లో అన్ని శాఖలు సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ సుబ్రహ్మణ్యం, పరిశ్రమల శాఖ జి.ఎం పాపా రావు, పలు శాఖలకు చెందిన అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం పాట వాయిదా



విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నగరంలోని మార్కెట్ ఆసీలు వసూలుకై నిర్వహించిన బహిరంగ వేలం పాట వాయిదా పడినట్లు సహాయ కమిషనర్ తిరుమల రావు తెలిపారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ మేరకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. అయితే సదరు వేలంపాట కార్యక్రమానికి ఆసక్తిగల పాటదారులు ఎవరూ హాజరు కాలేనందున వాయిదా పడింది. ఈ మేరకు తదుపరి బహిరంగ వేలం పాట నిర్వహించే తేదీలను త్వరలో ప్రకటిస్తామని సహాయ కమిషనర్ తిరుమలరావు తెలిపారు.

పసుపు సైన్యానికి నమస్కారాలు : పాలకొండ శంఖారావం సభలో యువనేత నారా లోకేష్

విశాలాంధ్ర - పాలకొండ : గత నాలుగేళ్ల 10 నెలలుగా ఎన్ని కేసులు పెట్టినా, ఇబ్బందులు పెట్టినా, ఎత్తిన జెండా దించకుండా, మడమతిప్పకుండా కాపుకాసిన పసుపు సైన్యానికి నా నమస్కారాలని, పోరాటాల గడ్డ, ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్ర. ఏ రాష్ట్రం, దేశం వెళ్లినా సిక్కోలు వాసులే ఉంటారు. మన రక్తంలోనే కష్టపడేతత్వం ఉందన్నారు. అసలు ఉత్తరాంధ్ర స్పీడే వేరు. ఎవరైనా మంచిపని చేస్తే జీవితాంతం గుర్తుంచుకుంటారు. చెడు చేస్తే తాట తీస్తారని, మన్యం వీరుడు అల్లూరు సీతారామరాజు నడిచిన పుణ్యభూమి. ఇలాంటి ప్రాంతానికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నా నన్నారు. జగన్ నిజం చెబితే తల వంద ముక్కలు అవుతుంది. అబద్ధాలకు, మోసాలకు ప్యాంట్, షర్ట్ వేస్తే జగన్ రెడ్డిలా ఉంటారు. 45 ఏళ్లు దాటిన ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తామన్నారు. ఇచ్చారా? ఎన్నికల ముందు 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఏడాదికి 6వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీచేస్తామని చెప్పి మడమతిప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్స్ మూసేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ఎత్తేశారు. ఎన్నికలకు రెండునెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ పేరుతో డ్రామా ఆడుతున్నారు. అధికారంలోకి వచ్చాక ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, పెండింగ్ పోస్టులన్నీ భర్తీ చేసే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. ఎన్నికలకు కనీసం నాలుగు నెలల ముందు కూడా గ్రూప్-2 విడుదల చేయలేదు. కేవలం రెండు నెలల ముందు విడుదల చేస్తున్నారు. లక్షలు లక్షలు పెట్టి కోచింగ్ లు తీసుకుంటే కేవలం 800 గ్రూప్ - 2 పోస్టులు భర్తీ మాత్రమే భర్తీ చేస్తున్నారు. దీనికి 5 లక్షల మంది పోటీపడుతున్నారు. జగన్ ను చూస్తే బిల్డప్ బాబాయ్ గుర్తుకువస్తాడు. కోట్లు ఖర్చు పెట్టి యాత్ర-2 తీసి చూడమంటే వైసీపీ ఎమ్మెల్యేలే పారిపోతున్నారు. వైకాపా ఎమ్మెల్యేలకు అంతిమ యాత్ర మొదలైంది. జగన్ అర్జునుడు, అభిమన్యుడు కాదు... సైకో, భస్మాసురుడు, సద్దాం హుస్సేన్. టీడీపీ కట్టిన వాటికి వైసీపీ రంగులు వేసుకుంటున్నారు. జగన్ మీ బిడ్డ నంటూ ప్రజల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. సర్వే రాళ్లపై జగన్ రెడ్డి బొమ్మ వేసుకుంటున్నారు. చంద్రబాబులా ఇమేజ్ రావాలని తెగ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు విజనరీ, జగన్ రెడ్డి ప్రిజనరీ. చంద్రబాబును చూస్తే కియా గుర్తుకువస్తుంది. 73 ఏళ్ల చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైల్లో నిర్బంధించారు. మొదట 3వేల కోట్ల కుంభకోణం అన్నారు, తర్వాత 270 కోట్లన్నారు, ఇప్పుడు 27 కోట్లు అంటున్నారు. అవినీతిపై చర్చించడానికి నేను సిద్ధం, మీరు సిద్ధమా అని జగన్ కు సవాల్ విసురుతున్నా. చంద్రబాబు జైల్లో ఉంటే ఆయన చేసిన మంచి పనులు రోజుకొకటి బయటకు వచ్చాయి. జగన్ లోపలుంటే ఆయన చేసిన కుంభకోణాలు బయటకొచ్చాయి. జగన్ రెడ్డిని తల్లి, చెల్లే నమ్మడం లేదు... జనం ఎలా నమ్మాలి? ఎన్నికల అవసరం తీరాక తల్లి, చెల్లిని మెడ పట్టుకుని బయటకు గెంటేశారు. జగన్ ఇంట్లో రక్షణ లేదని షర్మిల, సునీత వాపోతున్నారు. ఇక తెలుగింటి ఆడపడుచులకు ఏం రక్షణ ఉంటుంది? షర్మిల ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే వైకాపా పేటీఎం కుక్కలు ఇష్టానుసారంగా మొరుగుతున్నాయి. రెండు నెలల్లో జగన్ పని అయిపోతుంది. పేటీఎం బ్యాచ్ పక్క రాష్ట్రానికి పారిపోతారు. జగన్ ను చూస్తే కటింగ్, ఫిట్టింగ్ మాస్టర్ గుర్తుకువస్తాడు. బల్లపైన బుసుగు బటన్ నొక్కి రూ.10 అకౌంట్ లో వేసి, బల్ల కింద రెడ్ బటన్ తో వంద లాక్కుంటున్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి బాదుడే బాదుడు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచారు. ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచారు. రాబోయే రోజుల్లో మనం పీల్చే గాలిపైనా పన్ను వేస్తారు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, పెన్షన్ లు కట్ చేశారు... 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అన్నారు. సూపర్ -6 హామీలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత టీడీపీ శ్రేణులపై ఉంది. సమయం లేదు మిత్రమా..యుద్ధానికి సిద్ధమా? వచ్చే రెండు నెలలు కష్టపడి టీడీపీ-జనసేన ప్రభుత్వాన్ని గెలిపించాలి. మన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటియం బ్యాచ్ సిద్ధంగా ఉంటుంది. మన లక్ష్యం ఒక్కటే ఆంధ్ర రాష్ట్రం నుంచి సైకో జగన్ ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశాలుగా అప్ గ్రేడ్ చేయాలి

విశాలాంధ్ర - సీతంపేట : కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను, ఆశా వర్కర్లగా మార్పు చేయాలని, వారికి 10,000 కి వేతనం పెంచాలని ఐటిడిఏ ఏపిఓ రోసి రెడ్డికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు దావాలా. రమణారావు వినతిపత్రం అందించారు. ఆశ వర్కర్స్ కి అమలయితున్నటువంటి ఇతర సౌకర్యాలన్నీ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకి అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 14 ,15, 16 తేదీలలో ఐటీడీఏ ల వద్ద సామూహిక నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు సీతంపేట కార్యాలయంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం పిలుపునిచ్చారు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ మాలతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు సీతంపేట మండల కార్యదర్శి ఎం కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐటిడిఎవద్ద జరుగు సామూహిక నిరాహార దీక్షను సీతంపేటలో కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

యాదవుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక ధర్మపురి రోడ్డు వద్ద ఉన్న వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు ఇంటి వద్ద యాదవ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్మపురి మెయిన్ రోడ్డు నుండి ఇంటి వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని వెనకబడిన యాదవ కులాన్ని ముందుకు తీసుకొచ్చే విధంగా విజయనగరం అసెంబ్లీ సీటు, ఒక ఎమ్మెల్సీ యాదవులకి కేటాయించడంతోపాటు అన్ని రాజకీయ పార్టీ నేతలు యాదవులకు సముచిత స్థానం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, గణేష్ యాదవ్, కిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారుతంత

డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ లో అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలి : యూటీఎఫ్

విశాలాంధ్ర - గరివిడి : రాష్ట్ర ప్రభుత్వం డి. ఎస్. సి.2024 పేరుతొ ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఈ నోటిఫికేషన్ లో ఎప్పుడో 12 సంవత్సరాల క్రిందట పోరాటాల ద్వారా రద్దు చేసిన అప్రెంటీస్ విధానాన్ని మరల ఈ ప్రభుత్వం తీసుకు రావడం చాలా అన్యాయమని, విద్యా వ్యవస్థలో తిరోగమన చర్య అని, ప్రతిభ కలిగిన ఉపాధ్యాయ అభ్యర్థులు ఎంతో కష్టబడి, టెట్ లో అర్హత పొంది, రెగ్యులర్ పోస్టులలో నియమించబడే వారిని హే యమైన, దుర్మార్గమైన అప్రెంటీస్ విధానం ద్వారా నిమించడం హేయమైన చర్య అని, అప్రేంటిస్ విధానాన్ని రద్దు చేసే వరకు డి. ఎస్. సి. రాసే అభ్యర్డులు ఉపాధ్యాయులతో కలిసి ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోరాటం చేస్తుందని విడుదల చేసిన జి. ఓ. నెం.12 తే 12-2-2024 ప్రతులను గరివిడి %ఖుఖీ% కార్యాలయం వద్ద దగ్ధంచేసారు. ఈ కార్యక్రమం లో %ఖుఖీ% రాష్ట్ర ప్రతినిదులు, డి. రాము, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎ. సత్య శ్రీనివాసు, గొర్లె పద్మావతి, జిల్లా గౌరవాధ్యక్షులు మీసాల అప్పల నాయుడు, జిల్లా కార్యదర్శి సూరి శ్రీనివాసరావు, మండల బాధ్యులు రవికుమార్, ఐక్య సత్యనారాయణ, బి. బంగారాజు, ఎం. రఘునాథరాజు, ఎ. కనకేశ్వర రావు, వరప్రసాద్,జి. ఆర్. ఎల్. లావణ్య, నాగేశ్వర రావు, పి. ప్రకాష్, ఎం. వి. రమణ, తదితరులు పాల్గొని జి. వో. ప్రతులను తగుల బెట్టి నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ చర్యలను ఖండించి, అప్రెంటీస్ ప్రతి పాదనలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

లోకేష్ శంఖారావం సభకు టీడీపీ శ్రేణులు భారీగా తరలిరావాలి

టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : లోకేష్ శంఖారావం సభకు టీడీపీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎస్.కోట పట్టణంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 17వ తేదీ శనివారం నాడు, వేపాడ మండలం సోంపురం జంక్షన్ వద్ద గల లేఔట్లో జరగబోయే శంఖారావం సభను విజయవంతానికి పార్టీ నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. గతంలో లోకేష్ చేసిన యువగళం పాదయాత్రతో వైసీపీ అరాచక ప్రభుత్వ పతనం ప్రారంభమైందని అన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గానికి.. తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవాన్ని తేవడానికి, యువతకు బంగారు భవిష్యత్ కోసం, చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో దూసుకుపోతున్న లోకేష్ శంఖారావం సభకు నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు భారీగా తరలిరావాలని సూచించారు. ఎస్.కోట పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల నుండి ఎక్కువగా యువతను తీసుకుని రావాలని, అలాగే క్లస్టర్, బూత్ ఇంఛార్జ్ లతో పాటుగా కుటుంబ సాధికార సమితి సభ్యులను నారా లోకేష్ కలిసి సమావేశం అవుతారని స్పష్టం చేశారు. తప్పనిసరిగా లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలని టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్. కోట మండల పార్టీ అధ్యక్షులు జిఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ,క్లస్టర్ కాపుగంటి వాసు, జడ్పిటిసి అభ్యర్థి బీసెట్టి అరుణ, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ కనిశెట్టి ఈశ్వరరావు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లు, ఎస్.కోట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ వికాస్ బ్యాంక్ భీమా రూ.4 లక్షలు చెక్కు అందజేత

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో ఆంధ్రప్రదేశ్ మండలంలోని దబ్బగడ్డ పంచాయతీ పరిధిలో దబ్బ గడ్డ విజయరాంపురం గ్రామాలలో ఇటీవలే అనారోగ్య కారణంగా మృతి చెందిన సీధరపు ఇరుపమ్మ, ఇప్పాకుల రాము మృతి చెందారు. మృతి చెందిన వారు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకులో పీఎం జే జే బి వై పి ఎం ఎస్ బి వై ఇన్సూరెన్స్ పాలసీలు చేయించియున్నారు. ఈ నేపథ్యంలో ఇరుపమ్మ, రాము ఖాతాదారుల యొక్క నామినీలకు ఇప్పాకుల రవి, సీధరపు రౌతు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున బీమా చెక్కులు అందించడం మంగళవారం జరిగిందని స్థానిక ఏపీజీవీబీ మేనేజర్ బాబు తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాలు మధ్య వయసుగల ఖాతాదారులు పి ఎం జె బి వై, పీఎం ఎస్బివై ఏడాదికి ఒకసారి ప్రీమియంలు చెల్లించుకోవాలని ఆయన సూచించారు. ప్రీమియం పొంది ఉన్న ఖాతాదారులు ప్రమాదవశాత్తు మృతి చెందితే సంబంధిత నామినీలకు నాలుగు లక్షలు సాధారణ మృతికి రెండు లక్షల చొప్పున బీమా సొమ్ము చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివో ఏ మర్రి ఆదం దొర బ్యాంకు మిత్ర మల్యాడ రామారావు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు

డిప్యూటీ సీఎం రాజన్నదొర

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లామక్కువ మండలంలో వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో పంచాయతీలలో ఏర్పాటుచేసిన సచివాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని అందుతున్నాయని డిప్యూటీ సీఎం పీడికి రాజన్న దొ ర అభిప్రాయపడ్డారు మండలం పరిదిలో మంగళవారం చప్పుబుచ్చింపేట ,సరేవలస,పనసభద్ర నూతన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవమ్ చేశారు సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రతి అభివృద్ధి పనులు ప్రజలు చేయంతకు చేరాయని ఆయన అన్నారు రానున్న ఎన్నికల్లో మరల వైసిపి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే మరి ఎంతో సంక్షేమాన్ని పొందాలని ప్రజలకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు శ్రీనువాసు నాయుడు మరియు మక్కువ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావుడి రంగు నాయుడు ఎంపీడీవో దేవకుమార్ తాసిల్దార్ సింహాచలం ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసిపికి పిల్లా విజయకుమార్, అవనాపు విజయ్, గాడు అప్పారావు రాజీనామా

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : వైసిపి సీనియర్ నాయకులు పిల్లావిజయకుమార్,యువజన విభాగం నాయకులు అవనాపు.విజయ్, మాజీ కౌన్సిలర్ గాడు అప్పారావు లు రాజీనామా చేశారు. మంగళవారం అవనాపు విజయ్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందుగా అవనాపు.విజయ్ మాట్లాడుతూ 2009 లో మొదటి సారి జగన్ కి చేదోడు వాదోడుగా ఉన్నామన్నారు. వై ఎస్ మరణం తర్వాత ఒదార్పు యాత్రకు అన్ని విధాలా అండగా ఉన్నామాన్నారు.అనేక సేవలు,కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆనాడు బొత్స సత్యనరాయణ ను,అశోక్ ను ఎదుర్కొని నిలబడ్డామన్నారు.2011 లో సమన్వయ కర్తగా ఉన్నాను. నేను సిఎం అవ్వడం ముఖ్యమని కోలగట్ల టికెట్ ఇస్తే అండగా నిలబడమని జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆనాడు కోలగట్ల గెలుపుకోసం పని చేయడం జరిగిందన్నారు .ఆస్తులు పోగొట్టుకొని,అనేక సేవలు వైసిపికి అందించడం జరిగిందన్నారు. మాకు పార్టీలో ఎటువంటి పదవులు ఇవ్వకుండా కోలగట్ల అవమాన పరిచారన్నారు.అధికారంలోకి వచ్చిన న తర్వాత పార్టీ కోసం పని చేసిన మా భవిష్యత్ రాజకీయాలకు అన్యాయం చేయడం జరిగిందన్నారు వైసిపి నాయకులు విజయసాయి రెడ్డి,. సుబ్బారెడ్డి ని,అదే విధంగా జిల్లా నాయకులు బొత్సకు,మజ్జి శ్రీనివాసరావు కి, ఎమ్మెల్యే విషయంలో చెప్పడం జరిగిందన్నారు అయినా వారెవ్వరూ పట్టించుకోలేదన్నారు. అనంతరం పిల్లా విజయకుమార్ మాట్లాడుతూ వైసిపి పుట్టినప్పుడు అధ్యక్షులుగా అవనాపు సూరిబాబు . తర్వాత చేరికల్లో మేము చేరడం జరిగిందన్నారు. 2014 తర్వాత జరిగిన మున్సిపల్ ఎన్నికలు లో పార్టీ టిక్కెట్లు ఇవ్వలేదు,సాంబశివరాజు గారు కూడా 40 వార్డుల్లో అభ్యర్థులను ప్రకటించి నిలబెట్టడం జరిగిందన్నారు.ఆ ఎన్నికల్లో అవనాపు చిన్నమ్మలు, గంటా చినతల్లి ని కౌన్సిలర్ల గా గెలిపించడంలో అవనాపు కుటుంబం ప్రధాన పాత్ర అన్నారు. సమాఖ్య ఆంధ్రలో అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. పదవులతో రాజకీయం చేయాలనే ఆలోచనతో ఎమ్మెల్యే కోలగట్ల పని చేశారన్నారు. 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యే కోలగట్ల ఓడిపోవడంతో ఆయన అక్కడినుంచి పార్టీ జిల్లా బాధ్యతలు చేపట్టి అవనాపు కుటుంబ సభ్యులను తొక్కే పెట్టే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. ఆనాడు విజయ్ నా తర్వాత నాయకుడు అని చెప్పి రాజకీయంగా అభివృద్ధి చేయాలని చెప్పి కుచిత బుద్ధితో నియంతలా వ్యవహరించి పార్టీ నుంచి దూరం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ పార్టీ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో ఏదో ఒక పార్టీలో కి వెళ్ళాలని చెప్పి మంత్రి బొత్స 2015 లో చెప్పడంతో ఆయనతో పాటు వైసిపి లో చేరడం జరిగిందన్నారు. పార్టీలో గ్రూపులు పెట్టి ముక్కలు చేసే ప్రయత్నం చేయడం కోలగట్ల ద్వారా జరిగిందన్నారు. పార్టీ కోసం క్రమశిక్షణతో ఉన్న వారిమి కనుక 2019 ఎన్నికల్లో పూర్తి సహాయం చేయడం జరిగిందన్నారు. తర్వాత జరిగిన మున్సిపల్ ఎన్నికలు లో 10 సీట్లు అడిగినా ఎమ్మెల్యే ఇవ్వలేదన్నారు. నాడు మంత్రి బొత్స చేతులెత్తేశారు. అయినా 48 వైసిపి కార్పొరేటరలు సీట్లు రావడానికి సహకరించా మన్నారు. నేడు కుళాయి,రోడ్డు కావాలన్నా ఎమ్మెల్యే ఇవ్వడం తప్ప,కార్పొరేటర్లుకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా నియంతలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.60 వేలు మంది కాపులు,40 వేలు మంది యాదవులు, 30 ఎస్సీలు ఉన్నారన్నారు. డిప్యూటి మేయర్ ఎస్సీలకు ఇవ్వాలని కోరితే ఇవ్వకుండా ఆయన కుమార్తెకు ఇచ్చారన్నారు. కార్పొరేషన్ల లో ఎస్సీలకు ,ఎస్టీలకు ఏ పదవి ఇవ్వలేదన్నారు. ఇంతకంటే నియంత పాలన ఏముందన్నారు. వైసిపి పార్టీ రోజు రోజుకు దిగజారుతోంది అన్నారు. నియంతను నియంత్రించలేని పరిస్థితిలో అధినాయకత్వం ఉందన్నారు. ఎమ్మెల్యే బాధను భరించలేక పరువు కోసం చాలామంది కార్పొరేటర్ పార్టీని బయటకు వచ్చేందుకు మాకు టచ్ లో ఉన్నారన్నారు. ఎమ్మెల్యే అరాచాకాలను అరికట్టేందుకు పార్టీకి రాజీనామా చేయడం జరుగుతుందన్నారు. అశోక్ గజపతిరాజు ఆనాడు విజయనగరం లాగా ఉండాలా,విజయవాడలా ఉండాలని అన్నారు.నేడు అదే విధంగా హత్యలు, మర్డర్లు,భూ ఆక్రమణలు జరుగుతున్నాయన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న జ్యూట్ పరిశ్రమలను మూసి వేయించి రియల్ ఎస్టేట్ చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే కోలగట్ల అన్నారు. చివరకు కుటుంబాలలో సైతం తగువులు పెట్టే పరిస్థితి లో ఎమ్మెల్యే ఉన్నారన్నారు. .మాన్సాస్ వ్యవహారంలో ఆందగజపతి రాజు కుమార్తెను దించి తగువులు పెట్టించరన్నారు. ఆ నాడు మంత్రి మాన్సాస్ వ్యవహారంలో దూరొద్దని ఆనాడు చెప్పడం జరిగిందన్నారు. విజయనగరం పట్టణానికి పట్టిన పీడను వదిలించుకోవడానికి రాజీనామా లు చేయడం జరిగిందన్నారు. విలేకర్ల సమావేశంలో మాజీ కౌన్సిలర్ గాడు అప్పారావు అనుచరులు ఉన్నారు.